# “బాల్యవివాహాలతో” “అనర్ధాలు ఆరోగ్య సమస్యలు”

## చిన్న చెరుకూరు అంగన్వాడి కేంద్రంలో సిడిపిఓ లక్ష్మీదేవి

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూన్ 9

మండలంలోని పేడూరు సెక్టార్ పరిధిలోని చిన్న చెరుకూరు అంగన్వాడి కేంద్రంలో మంగళవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కిషోర్ బాలిక వికాసం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఇందుకూరుపేట సిడిపిఓ లక్ష్మీదేవి మాట్లాడుతూ కిషోర్ బాలిక బాలురకు బాల్యవివాహాలు చేసుకోవడం ద్వారా అనర్ధాలు ఆరోగ్య సమస్యలు వస్తాయని తల్లిదండ్రులు ఈ విషయాన్ని అర్థం చేసుకొని స్త్రీ శిశు సంక్షేమ శాఖ సూచనలు సలహాలు పాటించాలని కోరారు చిన్నారుల తల్లులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త ఏఅనురాధ సహాయకురాలు ఎస్ సుస్మిత చిన్నారుల తల్లులు పాల్గొన్నారు



# రిషితా రెడ్డి జన్మదిన వేడుకల్లో గిరిజన మహిళలకు చీరల పంపిణీ,

### గిరిజనులు బొజ్జల కుటుంబానికి ఎప్పటికీ ఆత్మీయులేనన్న బొజ్జల బృందమ్మ,

### బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే కుటుంబ ధ్యేయమని వెల్లడి

### కొత్త కోనేరు ఎస్టీ కాలనీలో సేవా కార్యక్రమం,

స్వర్ణసాగరం- శ్రీకాళహస్తి,

గిరిజనులు బొజ్జల కుటుంబానికి అత్యంత ఆప్తులు, ఆత్మీయులని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు బొజ్జల బృందమ్మ పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే తమ కుటుంబ ప్రధాన ధ్యేయమని ఆమె తెలిపారు.శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం పట్టణంలోని 18వ వార్డు పరిధిలోని కొత్త కోనేరు ఎస్టీ కాలనీలో గిరిజన మహిళలకు చీరలు పంపిణీ చేశారు. గిరిజన సలహా మండలి సభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎం. సుబ్బయ్య





సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ, గత ఏడు దశాబ్దాలుగా బొజ్జల కుటుంబం ప్రజాసేవను కర్తవ్యంగా భావించి ముందుకు సాగుతోందన్నారు. స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఆశయాలను కొనసాగిస్తూ సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతికి తమ కుటుంబం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. అవసరంలో ఉన్న ప్రతి వర్గానికి అండగా నిలవడం బొజ్జల కుటుంబ సంప్రదాయమని పేర్కొన్నారు.గిరిజన సలహా మండలి సభ్యుడు ఎం. సుబ్బయ్య మాట్లాడుతూ, గిరిజనుల సంక్షేమం కోసం బొజ్జల కుటుంబం ఎల్లప్పుడూ ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. రిషితా రెడ్డి జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమని చెప్పారు.ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు విజయకుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చెంచయ్య నాయుడు, రాష్ట్ర నాయకులు లక్కమనేని మధు బాబు, డా. ఎం. ఉమేష్ రావు, బీమాల భాస్కర్, గాదిపాకుల గోపీనాథ్, వజ్రం కిషోర్, చాంద్ బాషా, కోట చంద్రశేఖర్, నూర్ మొహమ్మద్, గాజుల భగత్, తుపాకుల ప్రసాద్, చిల్లకూరు మణి, పూల శేఖర్, సులేమాన్, గంగనపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యకు మహిళలకు స్వర్ణావకాశం,

### శ్రీకాళహస్తి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో యూజీ, పీజీ అడ్మిషన్లు ఉచిత భోజనం, హాస్టల్ వసతి, ఉపాధి శిక్షణతో ప్రత్యేక సదుపాయాలు,

స్వర్ణసాగరం -శ్రీకాళహస్తి,

ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థినులకు శ్రీకాళహస్తి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల స్వర్ణావకాశాన్ని అందిస్తోంది. 2026-27 విద్యా సంవత్సరానికి గాను వివిధ యూజీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. రాజశేఖర్ తెలిపారు.కళాశాలలో బీఎస్సీ (కంప్యూటర్ సైన్స్, ఫిజిక్స్, జువాలజీ, బోటనీ), బీకాం (కంప్యూటర్ అప్లికేషన్స్), బీబీఏ (డిజిటల్ మార్కెటింగ్), బీఏ (హిస్టరీ) యూజీ కోర్సులతో పాటు ఎంకాం, ఎమ్మెస్సీ జువాలజీ పీజీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు.విద్యార్థినుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ కళాశాలలో ఉచిత మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పిస్తున్నా మని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థినుల కోసం కళా శాల సమీపంలోనే హాస్టల్ వస తి సౌకర్యం అందుబాటులో ఉందన్నారు.నేటి పోటీ ప్రపంచాన్ని దృష్టిలో ఉంచుకుని జేకేసీ ద్వారా నైపుణ్యాభివృద్ధి శిక్షణ, క్యాంపస్ రిక్రూట్‌మెంట్, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. డిజిటల్ తరగతి గదులు, వై-ఫై, ఆధునిక కంప్యూటర్, సైన్స్ ల్యాబ్‌లు, సుసంపన్నమైన గ్రం థాలయం వంటి సౌకర్యాలు విద్యార్థినులకు అందుబాటులో ఉన్నాయని వివరించారు.విద్యతో పాటు క్రీడలు, వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యత ఇస్తూ బాల్ బ్యాడ్మింటన్, కరాటే, ఫ్యాషన్ డిజైనింగ్, యోగా, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.ప్రవేశాలు కొనసా గుతున్నందున ఆసక్తి గల విద్యార్థినులు ఆలస్యం చేయకుండా కళాశాలను సందర్శించి అడ్మిషన్లు పొందాలని కోరారు. మరిన్ని వివరాల కోసం ప్రిన్సిపల్ డాక్టర్ బి. రాజశేఖర్ (9441964145), వైస్ ప్రిన్సిపల్ వి.కె. దీనదయాళ్ (9491312865)లను సంప్రదించవచ్చని తెలిపారు.



# “సంస్కృతి” “సాంప్రదాయాలకు” నిలయాలు ఆలయాలు

### శ్రీ వీర అభయాంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించిన మాజీ మంత్రి కాకాణి





పొదలకూరు స్వర్ణ సాగరం జూన్ 9

సంస్కృతి సాంప్రదాయాలకు నిల యాలు ఆల యాలని మాజీ మంత్రి వైఎస్ ఆర్సిపి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కాకాణిగో వర్ధన రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పురాతనమైనఈ ఆలయంలో రెడ్డి జన సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ఆయన హాజరైనారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో సంస్కృతి సాంప్రదాయాలకు ఆలయాలు నిలయాలన్నారుఈ సందర్భంగా మాజీ మంత్రికి వైఎస్సార్సీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహిస్తూ ఆంజనేయ స్వామి ఆలయవిశిష్టతను కాపాడుకోవడం లో భక్తులభక్తిని కొనియాడారురాష్ట్ర ప్రజలకు శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఉండాలనిఅదేవిధంగా మాజీ ముఖ్యమంత్రివైయస్ జగన్మోహన్ రెడ్డికిఆ స్వామి కటాక్షాలు పుష్కలంగా ఉండాలని అన్నారుకార్యక్రమం నిర్వహించిన రెడ్డి జన సేవా సంఘం ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు

# జయభారత్ వైద్యశాల ప్రాంగణంలో"పాలపర్తి"


### జన్మదిన వేడుకలు అన్న ప్రసాద వితరణ




నెల్లూరు స్వర్ణ సాగరం జూన్ 9

నెల్లూరు జయభారత్ వైద్యశాల ప్రాంగణంలో మంగళవారం చిరంజీవి పాలపర్తి దత్తాత్రేయ వెంకట దీపక్ జన్మదిన వేడుకలు కుటుంబీకులు ఆత్మీయుల మధ్య నిరాడంబరంగా జరుపుకున్నారు.లోక కళ్యాణార్ధం అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ వేడుకలలో దీపక్ తల్లిదండ్రులు మాధురి హేమేంద్ర దంపతులు సోదరుడు సాత్విక్ పెదనాన్న గోపాలకృష్ణ తాత అమ్మమ్మలు కోడూరు సత్యం రంగనాయకమ్మ కార్య నిర్వహకులు వరదరాజు సుబ్బారావు నరసింహస్వామి గుర్రం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# రెండవ రోజు యోగాంధ్ర ఉత్సవాలు



కాణిపాకం, స్వర్ణ సాగరం జూన్ 9

వైభవంగా యోగాంధ్ర కార్యక్రమం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం ఆస్థాన మండపం నందు యోగాంధ్ర ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు ఉదయం యోగ నిర్వహించడం జరిగింది, దేవస్థానం ఈవో పెంచల కిషోర్ , మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చు, మానసిక ఒత్తిడిలు దూరం చేయొచ్చు, యోగ విశిష్టత తెలియజేశారు, దేవస్థానం సిబ్బంది, మరియు పరిసర గ్రామస్తులు, భక్తులతో యోగాలో పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎస్వి కృష్ణారెడ్డి, హరి మాధవరెడ్డి, సూపరెంట్ కోదండపాణి, దేవస్థానం సిబ్బంది పరిసర గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# రాష్ట్ర గవర్నర్ కు నెల్లూరులో ఘన స్వాగతం



నెల్లూరు స్వర్ణ సాగరం జూన్ 9

:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ నెల్లూరు విచ్చేసిన సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి , ప్రజాప్రతినిధులు , కలెక్టర్ హిమాన్ష్ శుక్లా, జిల్లా ఎస్పీ ఘన స్వాగతం పలికారు. విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ 10, 11, 12వ స్నాతకోత్సవ (కాన్వొకేషన్) కార్యక్రమంలో పాల్గొనేందుకు నెల్లూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్ హెలీపాడ్ కు మంగళవారం ఉదయం 11.15 గంటలకు రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ చేరుకున్నారు. రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ కు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అపూర్వ స్వాగతం పలికిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి. అలాగే నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఇన్చార్జి ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ , ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, నెల్లూరు నగర మేయర్ సుజాత, విక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ డాక్టర్. సునీత, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ తదిరులు గవర్నర్ కు ఘన స్వాగతం పలికారు.

# రాష్ట్ర గవర్నర్ నజీర్అహమ్మద్ కు స్వాగతం పలికిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి



నెల్లూరు స్వర్ణ సాగరం జూన్ 9

విక్రమ సింహపురి యూనివర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు నెల్లూరుకు విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ నజీర్ అహ్మద్ కు పోలీస్ పరేడ్ మైదానంలో ఆత్మీయ స్వాగతం పలికిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

# కోడూరులో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

### మండల బాధ్యులు బహుజన్ తో పాటు నూతన కేడర్






తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూన్ 9

మండలం లోని కోడూరు గ్రామంలో ఉన్న సంజీవని పిఆర్సి నందు రైతులకు పకృతి వ్యవసాయం మీద అవగాహన మరియు పిఎండిఎస్ కిట్లులను పంపిణీ చేయుట ఇతర విషయాలపై రైతులకు అవగాహన కల్పించారు మండల బాధ్యులు బహుజన్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా సహజ సిద్ధమైన కూరలు పంటలు లభిస్తాయన్నారు. సేంద్రియ ఎరువులతో లభ్యమైన పంటలు పండించుకునేందుకు రైతులు ముందుకు రావాలన్నారు రైతులు కొత్తగా ఎన్నుకున్న సంఘ సభ్యులు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు

# ఎస్ఐఆర్ సర్వేలో భాగంగా ఓటర్లు మ్యాపింగ్ చేసుకోవాలి

-సిపిఎం

స్వర్ణ సాగరం ఏర్పేడు



:ఎస్ఐఆర్ పేరుతో జరుగుతున్న ఓటరు జాబితా సర్వేలో భాగంగా అర్హులైన ఓటర్లు ఈ నెల 14వ తేదీలోపు తప్పనిసరిగా మ్యాపింగ్ చేసుకోవాలని సీపీఎం నాయకుడు కరీముల్లా సూచించారు.ఓటర్లు తమ వోటర్ ఐడీతో పాటు తల్లిదండ్రుల వోటర్ ఐడీ వివరాలను తీసుకుని సంబంధిత సచివాలయంలోని బీఎల్ఓను సంప్రదించి మ్యాపింగ్ పూర్తి చేసుకోవాలని తెలిపారు.జూన్ 14 తర్వాత మ్యాపింగ్ కోసం ఎంఆర్వో కార్యాలయాన్ని ఆశ్రయించాల్సి వస్తుందని పేర్కొన్నారు.ఓటరు జాబితాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ఎస్ఐఆర్ జాబితాలో పేరు ఉన్న ప్రతి ఒక్కరూ గడువులోపు మ్యాపింగ్ చేసుకోవాలని సీపీఎం తరపున కరీముల్లా కోరారు.

## కిషోర్ వికాసం అంగన్వాడి సూపర్వైజర్ భారతి



స్వర్ణ సాగరం పూతలపట్టు 09

ఐరాల ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని పూతలపట్టు మండలం పోటుకనుమ అంగన్వాడి కేంద్రంలో ఐరాల ప్రాజెక్టు ఆఫీసర్ నిర్మల ఆధ్వర్యంలో కిషోర్ వికాసం 12 వ సెషన్ జరిగింది. ఈ కార్యక్రమంలో యుక్త వయసు బాలికలకు బాలురకు బాల్య వివాహాల గురించి వివరించి చెప్పడమైనది. బాల్య వివాహం చేసుకోకూడదు. అలా చేసుకోవడం చెత్త రీత్యా నేరం. బాల్యవివాహాలు చేసుకోవడం చట్టరీత్యా నేరం. బాల్య వివాహాలు చేసిన వారికి శిక్ష పడుతుంది. గ్రామంలో బాలికల భద్రత సురక్షతమైన మార్గాలు ఉన్నాయా లేదా అని తల్లిదండ్రులను వివరించడ మైనది. బాలికలను ఉన్నత విద్య చదివిస్తున్న తల్లిదండ్రులను ప్రశంసించడమైనది. బాల్య వివాహాల వలన జరిగే నష్టాలు గురించి బాల బాధితులకు వివరించడమైనది ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ భారతి జి ఎం ఎస్ హెచ్ హేమలత ఏఎన్ఎం ప్రేమలత అంగన్వాడీ కార్యకర్తలు తేజవతి లావణ్య ఆశలు పాల్గొన్నారు.

## చిన్నారుల అభివృద్ధికి ఏఐ ఆధారిత స్క్రీనింగ్ శిక్షణ



స్వర్ణ సాగరం ఏర్పేడు,

బాల్య దశలోని చిన్నారులకు ముందస్తు ఎదుగుదల, ఆరోగ్య పర్యవేక్షణ ఎంతో అవసరమని రేణిగుంట ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి కే. కృష్ణవేణి తెలిపారు. తిరుపతి జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పేడు జడ్పీ ఉన్నత పాఠశాలలో "ఏఐ ఎనేబుల్డ్ ఎర్లీ చైల్డ్ డెవలప్‌మెంట్ స్క్రీనింగ్"పై ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ సున్నా నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు శాఖ ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ లావణ్య పిల్లల్లో పుట్టుకతో వచ్చే లోపాలు, రక్తహీనత, విటమిన్ లోపాలు, వినికిడి మరియు కంటి సమస్యలపై అవగాహన కల్పించారు. ఏఐ ఆధారిత యాప్ ద్వారా పిల్లల ఆరోగ్య పరిస్థితులను ముందుగానే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవచ్చని వివరించారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు అనిత, అనంతలక్ష్మి, రత్నమ్మ, బీపీసీ నిర్మల, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొమరం భీమ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణలో పాల్గొన్న కొవ్వాసు జగదీశ్వరి బోరగం



టీ నర్సాపురం స్వర్ణ సాగరం

టీ నర్సాపురం మండలంలో కొమరం భీమ్ మరియు విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి మరియు పోలవరం నియోజకవర్గ ఇన్చార్జ్, ఏపీ ట్రైకా చైర్మెన్ బోరగం శ్రీనివాసులు,విగ్రహ ఆవిష్కరణ అనంతరం కొమరం భీమ్,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, చేసిన సేవలను స్మరించుకున్న,సమాజంలో అణగారిన వర్గాల హక్కులు కోసం వారి చేసిన పోరాటం చిరస్మరణీయమని కొనియాడారు,ఈకార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు శీలం వెంకటేశ్వరరావు,రాంబాబు, ఏఎంసి చైర్మెన్ రామారావు, కాకి లక్ష్మీ,మరియు కూటమి కార్యకర్తలు,పలువురు నాయకులు పాల్గొన్నారు,

## వీఆర్వో మృతికి అధికారుల వేధింపులే కారణం

స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ



కర్నూల్ నగరపాల సంస్థలో విధులు నిర్వహిస్తున్న వీఆర్వో మహమ్మద్ హుస్సేన్ మృతి పట్ల మండలంలోని స్థానిక రెవెన్యూ అధికారులు మంగళవారం సంతాప కార్యక్రమం నిర్వహించారు. పని ఒత్తిడి వల్ల, అధికారుల వేధింపుల కారణంగానే విఆర్ఓ మృతి చెందినట్లు వారికి తెలిపారు. ప్రజలకు సేవ చేయడమే ధ్యేయంగా ఒక ఉద్యోగి ఇలాంటి పరిస్థితులలో ప్రాణాలు కోల్పోవడం ఎంతో దురదృష్టకరమని ,మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం తో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఎలాంటి సంఘటన జరగకుండా ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని వారి కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, సీనియర్ అసిస్టెంట్లు,వీఆర్వో, వీఆర్ఏలు, కంప్యూటర్ ఆపరేటర్స్ తదితరులు పాల్గొన్నారు

# ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం





### వైద్య అధికారి జి.ఎస్. లక్ష్మీ నరసమ్మ

ఐరాల, స్వర్ణ సాగరం జూన్ 9

ఐరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రతి నెల 9వ తారీఖున నిర్వహించే పి ఎం ఎస్ ఎం ఎ ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని వైద్యాధికారి డాక్టర్ జి.ఎస్ లక్ష్మీనరసమ్మ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఐరాల పరిధిలోని 10 సచివాలయాల నుంచి గర్భవతులు దాదాపుగా 40 మంది వచ్చి రక్త పరీక్షలు గర్భస్థ పరీక్షలు హాయిమోగ్లోబిన్ వంటి పద్నాలుగు పరీక్ష లు చేయించుకొని ఐరన్ క్యాల్షియం విటమిన్ మాత్రలు పొందడం జరిగింది,ఇందులో హైరిస్క్ ప్రెగ్నెన్సీ నీ ప్రత్యేకంగా పరీక్షించి చికిత్స అందించడం జరిగింది డాక్టర్ గారు గర్భ ధారణ దగ్గర నుంచి డెలివరీ పోస్ట్ డెలివరీ లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ఆహారపు నియమాలు నాకు గూర్చి వివరించారు. ఒత్తిడి నివారించి ప్రెగ్నెన్సీ ని సంతోషంగా గడిపిన చో సేఫ్ డెలివరీ అవుతుంది అని వివరించారు.

ఐరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెలివరీ శాతం పెరిగింది డెలివరీ అయినా వాళ్ళకి ఫ్రీ డెలివరీ కిట్స్ బహూకరించడం జరిగింది అని సేఫ్ ఇన్స్టిట్యూషనల్ డెలివరీ వలన తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని కావున కచ్చితంగా ఇన్స్టిట్యూషనల్ డెలివరీస్ ని పెంచాలని సందర్భంగా తెలిపారు .ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ఆదిలక్ష్మి సూపర్వైజర్లు చిన్నమ్మ రిజ్వానా మెయిల్ హెల్త్ అసిస్టెంట్ మునిరత్నం ఫార్మసిస్ట్ జయలక్ష్మి ల్యాబ్ టెక్నీషియన్ అజారుద్దీన్ స్టాఫ్ నర్స్ ప్రసన్న మాత ఎం ఎల్ హెచ్ పి లు ఇతర వైద్య సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలి: సీపీఎం నిరసన



స్వర్ణ సాగరం ఏర్పేడు,

పెరుగుతున్న పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పేడు కూడలిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల కారణంగానే నిత్యావసర వస్తువుల ధరలు, ఇంధన ధరలు విపరీతంగా పెరిగాయని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం పెట్రోల్‌పై అధిక పన్నులు వసూలు చేస్తోందని, వాటిని తగ్గిస్తే ప్రజలకు కొంత ఉపశమనం లభిస్తుందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పెట్రోల్‌పై విధిస్తున్న పన్నులను వెంటనే తగ్గించాలని, మధ్యతరగతి కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు రాంబాబు, రంగయ్య, వెంకటాద్రి, వెంకటేష్, అజయ్, కృష్ణ, నాగరాజు, ఆటో కార్మికులు శీను, వెంకటముని, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన యువనేత నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు



వికోట స్వర్ణ సాగరం జూన్ 09:

చిత్తూరు జిల్లా వి.కోట మండలం లోజనసేన యువ నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త ,ప్రసిద్ధ శ్రీ దుర్గామాత ఆలయ అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ నరసింహా రెడ్డి జన్మదిన వేడుకలు అంబరాన్నంటాయి.మంగళవారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాదులు జరిపించి,సాయంత్రం స్థానిక దుర్గామాత కమ్యూనిటీ భవనంలో కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు.అదేవిధంగా స్వగ్రామమైన చింతమాకులపల్లి పంచాయతీలో అభిమానుల, స్థానికుల ఆధ్వర్యంలో జరిగిన ఆయన పుట్టినరోజు సంబరాలు ఘనంగా ముగిసాయి.ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు బాబు, ఆలయ కోశాధికారి తుకారాం, ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల ,కార్యదర్శులు రమేష్ , జనార్దన్ ,బాలకృష్ణ ,కార్తీక్, పరంధామ, శివ ,ప్రతాప్ రెడ్డి,మహేష్ రెడ్డి, రాజేష్ ,బుసా రెడ్డి, గణేష్ ,శివరాజ్ ,భరత్ ,హరి తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర ధరలు పెరుగుదలపై వామపక్షాల ధర్నా



స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ

మండలం కేంద్రంలో ధరల పెరుగుదలపై భగ్గుమన్నా వామపక్షాలు నిత్యవసర మరియు పెట్రోల్ డీజిల్ ధరలపై మండిపడుతున్నావామపక్షాలు రెండు నెలల్లో నాలుగు సార్లు పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు గ్యాస్ ధరలో ఇంకా ఆకాశం అందుతున్నాయి.. గత రెండు నెలల్లో నాలుగు సార్లు పెట్రోల్ డీజిల్ ధరలు పెంచుతున్నారు.. నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నా యి. గ్యాస్ ధరలు పెరుగుతున్న నేపథ్యంలో పేదవాళ్ల ను దోచుకుంటున్నారు. కార్పొరేట్ శక్తులకు కేంద్ర ప్రభుత్వం అమ్ముడుపోయిందని ఆరోపించారు .. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల అధ్యక్షులు నలుగురి రమణయ్య సిపిఎం మండల అధ్యక్షులు కత్తి ధర్మయ్య కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి కత్తి హేమచంద్ర కేంద్ర ప్రభుత్వ ధరల పెరుగుదల విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు ఇది ప్రత్యక్షంగా పేదల యొక్క చెమటని రక్తాన్ని కేంద్ర ప్రభుత్వం అప్పనంగా దోచుకోవడమేనాని ఆరోపించారు..ఈ కార్యక్రమంలో దూడల సుబ్బయ్య, బుర్ర కృష్ణమూర్తి, ప్రకాష్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ నాయకులు పెద్ద ఎత్తున వామపక్షాలు కార్యకర్త లు తదితరులు పాల్గొన్నారు

## కనిగిరి డిపో లో యోగాంధ్ర కార్యక్రమం




కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 09

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రత్యేక "యోగాంధ్ర" కార్యక్రమములో భాగంగా మంగళవారం కనిగిరి పురపాలక సంఘం,ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ, ప్రజా రవాణా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో కనిగిరి ఆర్ టి సి డిపో నందు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు.యోగ గురువు గురుస్వామి రెడ్డి యోగాసనాలు చేయించారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం,శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతికి, జీవన విధానానికి యోగా ప్రతీకని యోగాసనాల ద్వారా అనారోగ్యాలు, మానసిక సమస్యలకు దూరంగా ఉండొచ్చునని అన్నారు.ఈ కార్యక్రమం లో ఆర్ టి సి సిబ్బంది, మున్సిపాలిటీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరం

### లింగ నిర్ధారణ పరీక్షలు చేయకుండా ఆపాలి

### లింగ నిర్ధారణమైన పరీక్షలు జరగకుండా వైద్య స్త్రీ, శిశు సంక్షేమ శాఖల అధికారులు చర్యలు చేపట్టాలి.

### ఆడ శిశువును కాపాడుదాం ... సృష్టిని రక్షిద్దాం : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



లింగ నిర్ధారణకు పాల్పడిన వ్యక్తుల

చిత్తూరు, జూన్ 9 :

జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమని చేసిన వారు, చేయించుకున్న వారు, ప్రోత్సహించిన వారు చట్ట ప్రకారం శిక్షార్హులు అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన లింగ వివక్షత నిర్మూలన పై అవగాహన కార్యక్రమము, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం 1994 రూల్స్ 1996 పై జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆడపిల్లల నిష్పత్తిని మెరుగుపరచడానికి పిసిపిఎన్డిటి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఇందుకు సంబంధించి అన్ని శాఖల వారు సహాయ సహకారాలను అందించాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్ ల పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.లింగ నిర్ధారణ నిషేధ చట్టం, భేటీ బచావో బేటి పడావో, సేవ్ ద గర్ల్ చైల్డ్ మొదలగు కార్యక్రమాల పై వైద్యాధికారులు తోపాటు 'స్వచ్ఛంద సంస్థలు' కూడా అవగాహన కార్యక్రమాలను ఎక్కువగా నిర్వహించాలని కోరారు. లింగ నిర్ధారణ చేసే ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లను కనిపెట్టేందుకు చేపట్టే డెకాయ్ ఆపరేషన్లు నిర్వహణకు పోలీస్ శాఖ, స్వచ్ఛంద సంస్థల సహాయ సహకారాలు అందించాలన్నారు.లింగ నిర్ధారణ చేసిన ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్ల పై చర్యలు తీసుకొని సీజ్ చేయాలని ఆదేశించారు.పోయిన నెలలో బంగారం పాల్యం నందు జరిగిన లింగ నిర్ధారణ ముఠాపై కఠన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ నాగ శశిభూషణ్ రెడ్డి, అడిషనల్ డి ఎం హెచ్ ఓ డాక్టర్ వెంకట ప్రసాద్, పిసిపిఎన్డిటి నోడల్ ఆఫీసర్ డాక్టర్ హనుమంతరావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణ,సిఐ మహిళా పోలీస్ శ్రీనివాస నాయుడు, శేషాద్రి ఎన్జీవో, ఐ సి డి ఎస్ పి డి వెంకటేశ్వరి,ఇంద్రాణి లీగల్ అసిస్టెంట్,రాజేంద్రప్రసాద్ డెమో ఇన్చార్జ్ సంబంధిత వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో కూటమి మోసాలను ఎండగట్టాలి - దద్దాల

**కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 09**

కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ని హనుమంతునిపాడు మండల పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి కూటగుండ్ల గ్రామ పంచాయతీకి సంబందించి పూర్తియిన సంస్థాగత నిర్మాణ కమిటీలు ఆయనకు అందజేశారు.ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ గ్రామాల్లో కూటమి ప్రభుత్వ వైఫల్యాలను, హామీల అమలులో జరుగుతున్న జాప్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.గ్రామాల్లోని ప్రతి ఇంటికీ వెళ్లి ఎన్నికల ముందు కూటమి ఇచ్చిన హామీలను గుర్తుచేయాలని,ఊరి కూడళ్లలో ప్రజలతో సమావేశాలు నిర్వహించి స్థానిక సమస్యలపై చర్చించాలని,ఇచ్చిన హామీలు జరిగిన వాస్తవాలు అనే పోలికలతో కూడిన కరపత్రాలను పంచాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు యక్కంటి శ్రీనివాసరెడ్డి, దేవిరెడ్డి



వెంకటరెడ్డి,దేవిరెడ్డి వెంకటస్వామిరెడ్డి,గాలం రామక్రిష్ణ, వేసుపోగు సంతోస్, దొంత రామయ్య,గుంటక రమణారెడ్డి,కస్తాల బాలాజీ, మల్లెల వెలుగొండయ్య,తాలపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు వెన్ను పోటుకు రెండేళ్ల పాలన ముఖా ముఖి కార్యక్రమంలో ఫోటోలు ప్రదర్శన





**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం. జూన్ 9**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలోని

మాజీ జిల్లా పరిషత్ చైర్మెన్ ఎం.బి. కుమార్ రాజా నివాసం నందు ఏర్పాటు చేసిన

చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్ళు, ముఖాముఖి కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి మండల కన్వీనర్ పాలేరు రామచంద్రా రెడ్డి

అధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్న పూతలపట్టు నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్ !

– లిచంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలు, కూటమి నాయకులు చేసిన విధ్వంసాలు , వైఎస్ఆర్ సీపీ నాయకులు చేసిన పోరాటాలు, మహిళలపై జరిగిన దాడులు, దౌర్జన్యాల మీద ఫోటో ప్రదర్శన వేసి సవివరంగా వివరించిన డాక్టర్ సునీల్ కుమార్..

– చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ వల్ల సమాజంలోని పలు వర్గాలకు తీవ్ర అన్యాయం జరిగింది, ముఖ్యంగా మహిళలు తీవ్రంగా నష్టపోయారు..

– చంద్రబాబు ప్రజలకు చేసిన మోసాలు, వెన్నుపోట్ల గురించి మాట్లాడాలంటే సమయం సరిపోదు, మహిళలకు ఎన్నికలకు ముందు ఇస్తానన్న హామీలు ఏవి పూర్తి చేయలేదు..

– ఎన్నికల సమయంలో ప్రకటించిన 'సూపర్ సిక్స్' పథకాల్లో దాదాపు నాలుగు హామీలు కేవలం మహిళల కోసమేనని చెప్పి, అధికారంలోకి వచ్చాక వాటిలో ఒక్కటి కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేదు ..

– ఇస్తానన్న హామీలను ఇవ్వకుండా మహిళలను దారుణంగా మోసం చేసిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబే , మహిళల కోసం పనిచేసిన ముఖ్యమంత్రి జగనన్న మాత్రమే

– ఆడబిడ్డ నిధి అన్నారు ఎవరికి ఇచ్చిన దాఖలాలు లేవు,తల్లికి వందనం మొదటి ఏడాది ఎగ్గొట్టి, తరువాత అరా, కొరా గా కొందరికి ఇచ్చారు, మిగిలిన వారికి మొండి చేయి చూపించారు...

– వితంతువులకు కొత్త పెన్షన్లు ఇవ్వడం లేదు,ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం కూడా ఒక్క సిలిండర్ కి డబ్బులు వేసి చేతులు దులుపుకున్నారు..

– మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం



కల్పించకపోగా, మహిళలు ఆ బస్సులో ప్రయాణించాలంటే ఇబ్బంది పడేలా చేశారు..

– చంద్రబాబు పథకాల దగ్గరకు వచ్చేసరికి, ప్రజలకు ఇచ్చిందేమీ లేదు, అబద్ధపు హామీలు తప్ప ..

– కూటమిపాలనలో మహిళలకు భద్రత కరువు, రాష్ట్రంలో ఎక్కడ చూసినా దాడులు దౌర్జన్యాలు ఎక్కువైపోయాయి ..

– కూటమి నాయకులే అధిక శాతం మహిళలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు,దౌర్జన్యాలు చేస్తున్నారు

– రాష్ట్రంలో గంజాయి, బెల్ట్ షాపుల ద్వారా 24 గంటలు మద్యం ఏరులై పారుతుంది..

– బెల్ట్ షాపులు, పర్మినెంట్ రూముల ద్వారా మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు,

– గత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి పాలనలో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, అత్యంత గౌరవంగా, భద్రతతో కూడిన జీవితం లభించింది...

– మహిళల సంక్షేమం కోసం నిజాయితీగా పనిచేసిన ఏకైక ముఖ్యమంత్రి జగనన్నే..

– గత జగనన్న ప్రభుత్వంలో ఉన్న సంస్కారం, సంక్షేమం ,ప్రస్తుత చంద్రబాబు నాయుడు పాలనలో కరువయ్యాయి..

– కూటమి ప్రభుత్వ నిర్ణయాల వల్ల మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు..

– మహిళలకు కనీస భద్రత లేదు, అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళల పట్ల కీచకుల్లా ప్రవర్తిస్తున్నారు..

– తిరుమల తిరుపతి దేవస్థానం (టిటి) చైర్మన్ గా ఉండే అర్హత బి ఆర్ నాయుడుకు లేదు..

– సంపద సృష్టిస్తాం" అని చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, ఇప్పుడు ఖజానా ఖాళీ అయిందనే నెపంతో ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా అమలు చేయడం లేదు ..

– ఎన్నికలకు ముందు మూడు వేల రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి యువతను మోసం చేశాడు

– చంద్రబాబు పాలనలో రైతులు పూర్తిగా రోడ్డున పడ్డారు, పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించడం లేదు.

– మార్కెట్లో కనీసం యూరియా కూడా దొరకని పరిస్థితి నెలకొంది.పంట నష్టపోతే బీమా అందించే నాథుడే లేడు.

– గత జగనన్న ప్రభుత్వంలో రైతులకు ఏ కష్టం వచ్చినా చెప్పుకోవడానికి 'రైతు భరోసా కేంద్రాలు' అండగా ఉండేవి. కానీ నేడు రైతుల సమస్యలను పట్టించుకునే వారే కరువయ్యారు"

– గత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం రాష్ట్రంలో సంపదను, నిజమైన సంక్షేమాన్ని తీసుకువచ్చింది . కానీ ప్రస్తుత చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో కేవలం అప్పులు, అరాచకాలు, అవినీతి మాత్రమే కనిపిస్తున్నాయి..

– రాబోయే ఎన్నికల్లో పూతలపట్టు నియోజకవర్గం లో మళ్ళీ వైఎస్సార్సీపీ జెండా ఎగరడం ఖాయం

– రాష్ట్ర ప్రజలకు మంచి రోజులు రావాలన్నా, ప్రజల శ్రేయస్సు కొనసాగాలన్నా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిగారిని మళ్ళీ గెలిపించుకోవాల్సిన అవసరం ఉంది.

– ప్రతి ఒక్కరం కష్టపడి మళ్ళీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందాం..

ఈ కార్యక్రమం లో పార్టీ మండల కన్వీనర్ పాలేరు రామచంద్రారెడ్డి,

రాష్ట్ర పాల ఏకరి విభాగం అధ్యక్షులు ఎం.బి. కుమార్ రాజా, మాజీ సింగిల్ విండో చైర్మెన్ దత్తాత్రేయ రెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్ విభాగం ప్రధాన కార్యదర్శి ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర సోషల్ మీడియా సంయుక్త కార్యదర్శి కిషోర్ కుమార్ రెడ్డి,జిల్లా ట్రేడ్ యునియన్ ఉపాధ్యక్షుడు అన్ను, జిల్లా ట్రేడ్ యునియన్ కార్యదర్శి రఘుపతి రాజు,జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి సుబ్రమణ్యం, జిల్లా మైనార్టీ కార్యదర్శి సల్మాన్ మాజీ జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు మహేంద్ర,మాజీ సర్పంచ్ కాల్వ శ్రీనివాసులు,మాజీ వైస్ సర్పంచ్ లు కామరాజు,రఘుపతి,కుట్టిరాయల్, మండల ప్రదాన కార్యదర్శి కమలాపతి రెడ్డి,మండల యువజన విభాగం అధ్యక్షులు గజేంద్ర, మండల మైనార్టీ అధ్యక్షుడు షాకీర్, మండల ట్రేడ్ యునియన్ అధ్యక్షుడు రియాజ్,

నాయకులు ప్రతాప్ రెడ్డి, పరదేశి, ముబారక్, జగదీష్,వెంకటేష్ రెడ్డి, చిన్నా,శ్రావణ్,చరణ్,శరత్,కార్తిక్, జేస్సు, తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నల్ల బెలూన్లను గాల్లో వదిలి నిరసన తెలియజేశారు..

# 'కరెంట్ వాళ్ళ జన బాట'





## – ప్రజల సమస్యలను పరిష్కరించిన ఏఈ పి.అనిల్ కుమార్

**మనుబోలు, స్వర్ణ సాగరం:**

మనుబోలు మండలంలోని అరుంధతి వాడలో మంగళవారం విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం అధికారులు 'కరెంట్ వాళ్ళ జన బాట' కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ పర్యటనలో భాగంగా విద్యుత్ ఏఈ పి.అనిల్ కుమార్ మాట్లాడుతూ, స్థానిక ప్రజల విద్యుత్ సమస్యలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా, రాత్రిపూట చెట్టు కొమ్మలు విద్యుత్ తీగలకు తగిలి కరెంటు సరఫరాలో అంతరాయం కలుగుతోందని గుర్తించారు. స్పందించిన అధికారులు అక్కడికక్కడే ఆ సమస్యను పరిష్కరించారు. ఈ 'కరెంట్ వాళ్ళ జన బాట' కార్యక్రమం ద్వారా తక్కువ వోల్టేజ్ సమస్యలు, దెబ్బతిన్న విద్యుత్ ఉపకరణాల మరమ్మతులు మరియు విద్యుత్ ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నారు. ఏపీఎస్పీడీసీఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి గారి ఆదేశాల మేరకు, ప్రజల సమస్యలను తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించడానికి విద్యుత్ శాఖపై ప్రజల్లో సానుకూల అభిప్రాయాన్ని పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్బంద విద్య వద్దు అంగన్వాడీ విద్య ముద్దు




## సీడీపీఓ సరోజినీ

**కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 09**

కిషోరీ వికాసంలో భాగంగా మంగళవారం కనిగిరి పట్టణంలోని దొరువుబజార్ అంగన్వాడీ సెంటర్ నందు కిషోర బాలికలకు అవగాహణ సదస్సు ఏర్పాటు చేయడమైనది.ఈ కార్యక్రమంలో కనిగిరి సీడీపీఓ సరోజిని మాట్లాడుతూ బాల్య వివాహాలు నిరోధించి బాల, బాలికల ఉన్నత విద్య కు ప్రోత్సాహించాలని తద్వారా వారి భష్యత్తును తీర్చి దిద్దాలని తల్లి తండ్రులకు ఆమె తెలియ చేసారు.విలువలతో కూడిన విద్యను అభ్యశిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆమె అన్నారు.01/06/2026 నుండి20/06/2026 వరకు అంగన్వాడీ పిలుస్తోంది కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో అట పాటలతో కూడిన విద్య అంగన్వాడీ విద్య అని 0 నుండి 6 సంవత్సరాలు వయసులో మెదడు పెరుగుదల 90% జరుగుతుందని నిర్భంద విద్య వద్దు అంగన్వాడీ విద్య ముద్దు అనే సందేశంతో ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో సూపర్వైసర్ సుమతి, ఏఎన్ఏం రాణి, అంగన్వాడీ వర్కర్ బీబిజాన్, ఆశా వర్కర్,మదర్స్, కిషోర బాలికలు పాల్గొన్నారు.

# కనిగిరి నియోజకవర్గం స్థాయి ఓటర్ అవగాహణ సదస్సు

## ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి





**కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 09**

కనిగిరి నియోజకవర్గంలోని నియోజకవర్గ స్థాయి ఓటర్ అవగాహన సదస్సు కార్యక్రమాన్ని అమరావతి గ్రౌండ్స్ లో మంగళవారం కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ఉమ్మడి ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ్ రెడ్డి నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ా×= (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో భాగంగా కనిగిరి నియోజకవర్గంలోని క్లస్టర్ యూనిట్ బూత్ గ్రామ కమిటీ మండల కమిటీ సీనియర్ నాయకులతో నియోజకవర్గస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించి జూన్ 15వ తారీకు నుంచి జూలై 15 తారీకు వరకు బిఎల్ఎ లు క్షేత్రస్థాయిలో బిఎల్ఓ లతో కలిసి ఇంటింటికి తిరిగి ఓట్లు చేర్పులు మార్పులు సంబంధించి సంబంధిత పత్రాలను సమర్పించి రసీదులను పొంది ఓటర్ లిస్ట్ మీద ప్రత్యేకమైన శ్రద్ధతో పనిని నిర్వర్తించాలని సూచించారు. బిఎల్ఎ ల ను సమన్వయం చేసే విధంగా క్లస్టర్ యూనిట్ లు బాధ్యతగా తీసుకొని టెక్నికల్ సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి సమస్యలను తీర్చాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు మరియు క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీలు అనుబంధ సంఘాలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోటి మంది ఆడబిడ్డల్ని కోటీశ్వరుల్ని చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## ఇందిరా మహిళ శక్తి విజయోత్సవ సదస్సు

### డోర్నకల్ మండల ప్రగతి ఆధ్వర్యంలో బయలుదేరిన బస్సు..

### జెండా ఊపి ప్రారంభించిన పట్టణ అధ్యక్షుడు కాల సుమేర్ జైన్,నాయకులు కొండేటి హరినాథ్ బాబు



**స్వర్ణ సాగరం డోర్నకల్ జూన్ 09**

కోటి మంది ఆడబిడ్డల్ని కోటీశ్వరులని చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాల సుమేర్ జైన్ అన్నారు. మంగళవారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో మహిళా సంఘాలకు సీఎం రేవంత్ చేతుల మీదుగా బస్సుల పంపిణీ కార్యక్రమానికి డోర్నకల్ మండల ప్రగతి ఆధ్వర్యంలో బయలుదేరిన బస్సును జెండా ఊపి అయన ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి' వంటి వినూత్న పథకాల ద్వారా మహిళలకు ఆర్థిక అండగా నిలవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం కె పాపయ్య, నాయకులు కాల సుశీల్ కుమార్ జైన్,గోపి, సర్వర్, మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు

# డోర్నకల్ పట్టణంలో నూతనంగా నిర్మించనున్న గంగమ్మ గుడికి రూ.20 వేల ఆర్థిక సహాయం

మాజీ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్



స్వర్ణ సాగరం డోర్నకల్, జూన్ 09:

డోర్నకల్ పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న గంగమ్మ గుడి నిర్మాణానికి మాజీ మంత్రివర్యులు శ్రీమతి సత్యవతి రాథోడ్ రూ.20,000 ఆర్థిక సహాయాన్ని ఆలయ నిర్వహణ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణం విజయవంతంగా పూర్తై భక్తులకు సేవలందించాలని ఆకాంక్షిస్తూ, సామాజిక మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మన్యు ప్యాట్నీ, సకినాల వెంకన్న, పచ్చిపాల మల్లేశం, పడాల యాకేష్, బోడి యోగేష్, ఎల్లావుల శివ, గణేష్, పచ్చిపాల శివ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులే బొజ్జల కుటుంబానికి బలమైన ఆత్మీయ బంధం,

## రిషితా రెడ్డి జన్మదినం సందర్భంగా ఎస్టీ కాలనీలో చీరల పంపిణీ

## బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే కుటుంబ ధ్యేయమన్న బృందమ్మ,



స్వర్ణసాగరం- శ్రీకాళహస్తి,

గిరిజనులు బొజ్జల కుటుంబానికి అత్యంత ఆప్తులు, ఆత్మీయులని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు శ్రీమతి బొజ్జల బృందమ్మ పేర్కొన్నారు. దశాబ్దాలుగా బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తూ ప్రజల ఆదరణ పొందిన బొజ్జల కుటుంబం, సామాజిక సేవను తన ప్రధాన బాధ్యతగా భావిస్తోందని ఆమె అన్నారు.శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి శ్రీమతి బొజ్జల రిషితా రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం పట్టణంలోని 18వ వార్డు కొత్త కోనేరు ఎస్టీ కాలనీలో గిరిజన మహిళలకు చీరలు పంపిణీ చేశారు. గిరిజన సలహా మండలి సభ్యుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎం. సుబ్బయ్య సహకారంతో నిర్వహించిన కార్యక్రమంలో బొజ్జల బృందమ్మ మహిళలకు చీరలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణా రెడ్డి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి బొజ్జల కుటుంబం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎం. సుబ్బయ్య, కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, పట్టణ అధ్యక్షుడు విజయకుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు, పార్టీ నాయకులు లక్కమనేని మధుబాబు, డా. ఉమేష్ రావు, బీమాల భాస్కర్, గాదిపాకుల గోపీనాథ్, వజ్రం కిషోర్, కోట చంద్రశేఖర్, నూర్ మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# రంగంపేట ఫ్లైఓవర్‌పై రోడ్డు ప్రమాదం.. ద్విచక్ర వాహనదారుడు మృతి





స్వర్ణ సాగరం పూతలపట్టు 9

పూతలపట్టు మండలం రంగంపేట సమీపంలోని ఫ్లైఓవర్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ ద్విచక్ర వాహనదారుడు మృతి చెందాడు. స్థానికుల వివరాల ప్రకారం, పలమనేరు ప్రాంతానికి చెందిన శ్రీనివాసులు తిరుపతికి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డారు.గాయపడిన ఆయనను స్థానికులు 1033 అంబులెన్స్ సేవల ద్వారా చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శ్రీనివాసులు మృతి చెందినట్లు సమాచారం.అయితే ప్రమాదం ఎలా జరిగిందనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. ప్రమాదవశాత్తు వాహనం అదుపుతప్పి పడిపోయిందా, లేక మరే ఇతర వాహనం ఢీకొట్టిందా అనే విషయంపై పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు తెలుస్తోంది.

# వైసీపీ శ్రేణులపై దాడులు జరిగితే ఊరుకునేది లేదు

## కాకాణి గోవర్ధన్ రెడ్డి హెచ్చరిక

మనుబోలు, స్వర్ణ సాగరం :

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తమ నాయకులు, కార్యకర్తలపై దాడులు పెరిగాయని, ఇకపై వాటిని సహించేది లేదని మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి తీవ్రస్థాయిలో హెచ్చరించారు. మంగళవారం మనుబోలులోని పద్మావతి కళ్యాణ మండపంలో నిర్వహించిన 'చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నల్ల బెలూన్ ల తో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి పాలనలో జరుగుతున్న అరాచకాలను తమ పార్టీ శ్రేణులు గమనిస్తున్నాయని స్పష్టం చేశారు. "తమ కార్యకర్తల జోలికి ఎవరైనా వస్తే తాటతీస్తాం. దాడులకు పాల్పడిన వారందరినీ గుర్తుపెట్టుకుంటున్నాం. భవిష్యత్తులో మా ప్రభుత్వం రాగానే దెబ్బకు దెబ్బ తీస్తాం" అని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత మాట్లాడుతూ, చంద్రబాబు





పాలనలో మహిళలపై దాడులు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో 'సూపర్ సిక్స్' పేరుతో మహిళలను నమ్మించి, అధికారంలోకి వచ్చాక దారుణంగా మోసం చేశారని ఆమె మండిపడ్డారు. "చంద్రబాబు హామీలలో ఏ ఒక్కటీ సక్రమంగా అమలు కాలేదు. మహిళలను ఇంతలా మోసం చేసిన ముఖ్యమంత్రి బహుశా చంద్రబాబు మాత్రమే" అని ఆమె విమర్శించారు. చంద్రబాబు చేస్తున్న మోసాలకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆమె చెప్పారు.ఈ సభలో వైసీపీ మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరగోపాల్ రెడ్డి, జడ్పీటీసీ చిట్టమూరు అనితమ్మ, నాయకులు చిట్టమూరు అజయ్ కుమార్ రెడ్డి, ముంగర రవీందర్ రెడ్డి, కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, దాసరి భాస్కర్ గౌడ్, ఎంపీపీ వజ్రమ్మ, కుదుముల వెంకటరమణ గౌడ్, ఉగ్గుముడి శశి కుమార్ రెడ్డి, గుండాల ఆదినారాయణ, దువ్వూరు సుధాకర్ రెడ్డి, కోసూరు కోటేశ్వర్ గౌడ్, యనమల అంకయ్య, సన్నారెడ్డి జానకి రెడ్డి, దాసరి మహేంద్ర వర్మ, ఆవుల తులసీరామ్ యాదవ్, ఆవుల జగదీష్ యాదవ్, తుపాకుల గిరి, ప్రదీప్ కుమార్ రెడ్డి, గుంజి రమేష్, చల్ల నవకోటి, షేక్ రఫీ, గురువిందపూడి మస్తాన్, దయాకర్, మల్లికార్జున, శివరాం, ఆవుల వెంకటరమణయ్య యాదవ్, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బొజ్జల రిషితా రెడ్డి జన్మదిన వేడుకలు,

## తొట్టంబేడులో అభిమానులు, నాయకుల సందడి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కార్యకర్తలు,

స్వర్ణసాగరం -తొట్టంబేడు,

శ్రీకాళహస్తి నియోజకవర్గశ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి జన్మదిన వేడుకలను తొట్టంబేడు మండల కేంద్రంలో అభిమానులు, పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.తంగేళ్లపాలెం పీఏసీఎస్ సింగిల్ విండో సహకార బ్యాంకు చైర్మన్ భీమల భాస్కర్ ముదిరాజ్, మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు బాలసుబ్రమణ్యం (మణి), మండల యువత ఉపాధ్యక్షుడు చందు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అభిమానులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రిషితా రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ బొజ్జల కుటుంబం ప్రజాసేవలో ముందుంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తోందని కొనియాడారు. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, రిషితా రెడ్డి కూడా సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గుమ్మడిపూడి దశరదాచారి, రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి (బీసీ విభాగం) ఆనంద్, డాక్టర్ ఉమేష్ రావు, తిరుపతి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొని రిషితా రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# మనుబోలు గర్ల్స్ హైస్కూల్ ప్లస్ విద్యార్థినుల అద్భుత ప్రగతి - అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం!



మనుబోలు, స్వర్ణ సాగరం:

విద్యార్థినుల విద్యా ప్రమాణాలను పెంచడంలో మనుబోలు గర్ల్స్ హైస్కూల్ ప్లస్ నిరంతరం కృషి చేస్తోంది. అటు అకడమిక్ అంశాల్లోనూ, ఇటు ఫలితాల్లోనూ ఈ పాఠశాల విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తున్నారు అని కళాశాల అధ్యాపక బృందం మంగళవారం తెలియజేశారు. వారు విద్యార్థినిల కోసం ఇంటింటికి క్యాంపెనింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు ఎస్ రమేష్ బాబు మాట్లాడుతూగత విద్యాసంవత్సరంలో సి.ఇ.సి విభాగంలో శ్రీలత 449 మార్కులతో సత్తా చాటగా, ఎం.పి.సి (విభాగంలోనూ విద్యార్థినులు అత్యధిక మార్కులను సాధించారు. ఈ విభాగాల్లోని విద్యార్థినులు వంద శాతం ఉత్తీర్ణత సాధించడం గమనార్హం. ప్రభుత్వ అనుమతితో కేవలం విద్యార్థినుల కోసం మాత్రమే ప్రత్యేకంగా నిర్వహిస్తున్న మా పాఠశాలలో ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. ఎం.పి.సి మరియు సి.ఇ.సి తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాల్లో బోధన అందుబాటులో ఉంది.అనుభవజ్ఞులైన ప్రతి సబ్జెక్టులోనూ ప్రావీణ్యం కలిగిన ఉపాధ్యాయులచే బోధన.విద్యార్థినుల విద్యా ప్రగతిపై ప్రత్యేక దృష్టి మీ కూతురి ఉజ్వల భవిష్యత్తు కల నెరవేర్చే నాణ్యమైన విద్యను అందించే మా మనుబోలు గర్ల్స్ హైస్కూల్ ప్లస్‌ను ఎంచుకోండి. అత్యుత్తమ ఫలితాలు, క్రమశిక్షణతో కూడిన వాతావరణం మా పాఠశాల ప్రత్యేకత మరిన్ని వివరాల కోసం నేడే మా పాఠశాలను సందర్శించండి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ఎస్ వసంతకుమారి, పి. వి రమేష్, జి. ఉషారాణి,ఎం రమేష్,డి.జయమ్మ కె.నాగలక్ష్మీ పి.వి శివరాం తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని బస్సులపై కఠిన చర్యలు

## - పోలీసు శాఖతో పాటు, జీఆర్పీ, ఆర్టీసీ అధికారులు సంయుక్తంగా తనిఖీలు



మనుబోలు,స్వర్ణ సాగరం:

ఇటీవల కాలంలో ప్రభుత్వ విభాగాల సమన్వయంతో సంయుక్త తనిఖీలు ముమ్మరంగా సాగుతున్నాయి. పోలీసు శాఖతో పాటు, జీఆర్పీ, ఆర్టీసీ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడం గమనార్హం అని మనుబోలు పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎం.శివ రాకేష్ మంగళవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

ఈ క్రమంలోనే, గూడూరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఉషారాణి వారి సిబ్బందితో కలిసి, మనుబోలు పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీలు చేపట్టారు. దీనిలో భాగంగా, వెహికల్ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది వాహనదారులకు అవగాహన కల్పించడంతో పాటు, పాఠశాల బస్సుల ఫిట్‌నెస్‌ను కూడా క్షుణ్ణంగా తనిఖీ చేశారు. వాహనదారుల భద్రత దృష్ట్యా ఈ తనిఖీలు నిరంతరాయంగా కొనసాగుతాయని అధికారులు తెలిపారు." ఈ తనిఖీలో పోలీస్ సిబ్బంది, రవాణా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నందమూరి బాలకృష్ణ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మారంరెడ్డి శ్రీధర్ రెడ్డి

కోట స్వర్ణసాగరం జూన్ 9

హిందూపురం ఎమ్మెల్యే సినీ హీరో పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ కు కోట మండలం కు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మారంరెడ్డి శ్రీధర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మారంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ సినీ హీరోగా నటుడుగా ఎన్నో చిత్రాలలో నటించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించారని అన్నారు.ప్రస్తుతం హిందూపురం ఎమ్మెల్యేగా ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో హిందూపురం ను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. నందమూరి బాలకృష్ణ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో తన రాజకీయ జీవితాన్ని పేద ప్రజల అభ్యున్నతికి అంకితం చేయాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాను అని అన్నారు.

# పద్మనాభం కేసు కలకలం.. డీఎస్పీకి ఛార్జ్ మెమో?

## ఇద్దరు సీఐలు, నలుగురు కానిస్టేబుళ్ల సస్పెన్షన్‌పై ప్రచారం

## శ్రీకాళహస్తి పోలీసు శాఖలో సంచలనం

## అధికారిక ధృవీకరణ కోసం ఎదురుచూపులు,

స్వర్ణసాగరం -శ్రీకాళహస్తి,

లాటరీ, మట్కా వ్యాపారాలతో సంబంధం ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పద్మనాభం కేసు శ్రీకాళహస్తి పోలీసు శాఖలో తీవ్ర చర్చకు దారితీసింది. ఈ వ్యవహారంలో పలువురు పోలీసు అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం వెలుగులోకి వచ్చింది.అందిన సమాచారం మేరకు శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహమూర్తికి ఛార్జ్ మెమో జారీ చేసినట్లు తెలుస్తోంది. అలాగే వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న సీఐ ప్రకాష్‌తో పాటు గతంలో అదే స్టేషన్‌లో పనిచేసిన సీఐ గోపిపై సస్పెన్షన్ వేటు పడినట్లు ప్రచారం జరుగుతోంది.టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుళ్ల క్రాంతి, ప్రతాప్, ప్రవీణ్‌లతో పాటు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న



హేమాద్రిని కూడా సస్పెండ్ చేసినట్లు సమాచారం. పద్మనాభం నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్న మట్కా వ్యవహారాల్లో కొందరు పోలీసు సిబ్బంది అక్రమ ప్రయోజనాలు పొందినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో



ఉన్నతాధికారులు విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది.

విచారణ నివేదిక ఆధారంగా ఈ చర్యలు తీసుకున్నట్లు పోలీసు వర్గాల్లో చర్చ జరుగుతున్నప్పటికీ, ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు. దీంతో ఈ వ్యవహారం శ్రీకాళహస్తి పోలీసు శాఖలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.అయితే సస్పెన్షన్లు, ఛార్జ్ మెమోకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారిక ఉత్తర్వులు వెలువడిన తర్వాతే స్పష్టత వచ్చే అవకాశం ఉంది.